అల్లాహ్ నిర్దేశించిన హుదూద్ మహాశిక్షలను మినహాయించి, ఎవరికీ పది కొరడా దెబ్బల కంటే ఎక్కువ కొరడా దెబ్బల శిక్ష విధించకూడదు

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకుతూ ఉండగా తాను విన్నానని అబూ
బుర్దహ్ అల్ అన్సారీ రదియల్లాహు అన్హు ఉల్లేఖించినారు: "అల్లాహ్ నిర్దేశించిన
హుదూద్ మహాశిక్షలను మినహాయించి, ఎవరికీ పది కొరడా దెబ్బల కంటే ఎక్కువ కొరడా దెబ్బల శిక్ష విధించకూడదు"
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది కొరడా దెబ్బలకు మించి ఎవరినీ కొరడా దెబ్బలు కొట్టకూడదని నిషేధించారు. అయితే, ఈ నిషేధం, పెద్ద పాపాలకు నిర్దేశించబడిన హుదూద్ మహాశిక్షలకు వర్తించదు. ఇక్కడ ఉద్దేశ్యం ఏమిటంటే, శిక్షార్థంగా కొట్టడం, ఉదాహరణకు భార్య లేదా బిడ్డను కొరడాతో కొట్టడం, అది పది కొరడా దెబ్బలకు మించకూడదు.

http://sunnah.global/hadeeth/te/show/2987